క్లుప్తంగా

వైఎస్సార్ సీపీ విజయం కోరుతూ పాదయాత్ర



పాదయాత్ర చేస్తున్న వారికి సంఘీభావం తెలుపుతున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు

ఏలేశ్వరం: వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఘన విజయం సాధించి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ అధికారం చేపట్టాలని కోరుతూ ఆ పార్టీ నేతలు మండలంలోని జె.అన్నవరం నుంచి అన్నవరం సత్యనారాయణస్వామి ఆలయానికి శుక్రవారం పాదయాత్ర చేపట్టారు. జె.అన్నవరం గ్రామానికి చెందిన కాకరపల్లి లోవ దుర్గ, పలివెల నాగేంద్ర పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా, చలమలశెట్టి సునీల్ ఎంపీగా, వరుపుల సుబ్బారావు ఎమ్మెల్యేగా విజయం సాధించాలని పాదయాత్ర చేపట్టామన్నారు. అన్నవరం సత్యనారాయణస్వామి ఆశీస్సులతో వైఎస్సార్ సీపీ అధికారం చేపట్టడం ఖాయమన్నారు. వీరికి వైఎస్సార్ సీపీ నియోజకవర్గ నేత వరుపుల సూరిబాబు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ అడపా పార్థసారథి, కొండపల్లి వెంకటేశ్వరరావు, కాలారి సత్తిబాబు, కోరాడ శ్రీను, నానిశెట్టి లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా మట్టి తరలిస్తే చర్యలు



పోలీసులు స్వాధీనం చేసుకున్న మట్టి ట్రాక్టర్లు

కిర్లంపూడి: అనుమతులు లేకుండా మట్టి అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై షేక్ జబీర్ హెచ్చరించారు. అనధికారికంగా మట్టిని రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను గురువారం అర్ధరాత్రి సింహాద్రిపురం అడ్డు రోడ్డులో పోలీసులు పట్టుకున్నారు. మైనింగ్ డిపార్ట్‌మెంట్ నుంచి ఎటువంటి అనుమతి పత్రాలు వారి వద్ద లేకపోవడంతో కేసు నమోదు చేసి తహసీల్దార్ కార్యాలయానికి రిపోర్టు పంపారు.

గడ్డివామి దగ్ధం



కేఎస్ కొత్తూరులో మంటలను అదుపు చేస్తున్న స్థానికులు, అగ్నిమాపక సిబ్బంది

కోటనందూరు: మండలంలోని పాతకొట్టాం పంచాయతీ పరిధిలోని కేఎస్ కొత్తూరులో శుక్రవారం గడ్డివామి దగ్ధమైంది. వివరాల్లోకి వెళ్లితే..గ్రామానికి చెందిన పైల దాలినాయుడు 2.8 ఎకరాల్లో వరి పండించి వచ్చిన గడ్డిని కుప్ప వేశాడు. గడ్డివామి పైభాగంలో వెళ్తన్న 11 కేవీ విద్యుత్ వైర్లు షార్ట్ సర్క్యూట్ అయ్యి మంటలు వ్యాపించాయి. ఆ నిప్పు రవ్వలు గడ్డివామిపై పడి గడ్డి కాలిపోయింది. సమాచారం అందుకున్న తుని అగ్నిమాపక కేంద్రం సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపు చేశారు. పంచాయతీ కార్యదర్శి కుశిరెడ్డి అప్పలరాజు, వీఆర్వో తోట లక్ష్మణరావు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ ప్రమాదంలో రూ.20 వేల ఆస్తి నష్టం జరిగినట్టు బాధిత రైతు దాలినాయుడు తెలిపారు.

ఎస్ఈబీ దాడుల్లో ఒకరి అరెస్టు

ప్రత్తిపాడు: స్థానిక స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్ఈబీ–సెబ్) పరిధిలో శుక్రవారం నిర్వహించిన దాడుల్లో మద్యంతో ఒకరిని అరెస్టు చేసినట్టు స్థానిక సెబ్ సీఐ ఎల్. చిరంజీవి తెలిపారు. శంఖవరం మండలం కత్తిపూడిలో బెల్ట్ షాపుపై దాడి చేసి, మద్యం విక్రయిస్తున్న నాగెళ్ల నాగేశ్వరరావును అరెస్టు చేశామన్నారు. అతని నుంచి 3.6 లీటర్ల యానాం మద్యం స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో సారా స్థావరంపై దాడి చేసి, సారా తయారీకి సిద్ధం చేసిన 600 లీటర్ల పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేశామన్నారు. ఈ దాడుల్లో ఎస్ఈబీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయ షెడ్ నిర్మాణానికి విరాళం



సిరిపురంలో నూకాలమ్మ ఆలయం వద్ద దాతల విరాళంలో నిర్మిస్తున్న రేకుల షెడ్డు

ఏలేశ్వరం: మండలంలోని సిరిపురం నూకలమ్మ ఆలయ ప్రాంగణంలో షెడ్ నిర్మాణానికి దాతలు విరాళం అందజేశారు. గ్రామానికి చెందిన మానూరి లత, గంగరాజు దంపతుల కుమారులు ప్రణీత్, రామ్‌చరణ్ రూ.30 వేల అందజేశారు. దాతలు ఇచ్చిన ఆర్థిక సాయంతో ఆలయ కమిటీ సభ్యులు రేకుల షెడ్ ఏర్పాటు చేశారు. దాతలను ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు.

సంక్షేమ ప్రభుత్వానికి పట్టం కట్టండి

- రోడ్లు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా
- తునిలో ఎన్నికల ప్రచారం



పార్టీలో చేరిన వారితో మంత్రి దాడిశెట్టి రాజా



తునిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న మంత్రి రాజా

తుని: ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలు అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ అధికారంలోకి తీసుకురావాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి దాడిశెట్టి రాజా అన్నారు. తుని వీరవరపుపేటలో శుక్రవారం సాయంత్రం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా తొలుత బాబూ జగ్జీవన్‌రామ్, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి రాజా మాట్లాడుతూ ఇద్దరు మహనీయులు అడుగు జాడల్లో యువత పయనించాలన్నారు. ప్రజలు సంతోషంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చాక జరిగిన సంక్షేమం, అభివృద్ధి కళ్లకు కట్టినట్టుగా కనిపిస్తోందన్నారు. బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీలు పేదల సంక్షేమాన్ని అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నాయని విమర్శించారు. మీకు మంచి జరిగితేనే మాకు ఓటు వేయండి అని ధైర్యంగా అడుగుతున్నామన్నారు. ప్రతిపక్ష నేతలు ప్రజలకు ఏమి చేస్తారో చెప్పే పరిస్థితి లేదన్నారు. పెత్తందారులకు– పేదలకు జరుగుతున్న ఎన్నికల సంగ్రామంలో ప్రజలు ఎటు వైపు ఉండాలో నిర్ణయించుకోవాలన్నారు. అనంతరం గడపగడపకూ వెళ్లి ప్రభుత్వం చేసిన మంచిని ప్రజలకు వివరించారు. వీరవరపుపేటలో రూ.కోట్లతో అభివృద్ధి పనులు చేశామన్నారు. మీ పిల్లల బంగారు భవిష్యత్ కోసం వచ్చే ఎన్నికల్లో కాకినాడ ఎంపీగా చలమలశెట్టి సునీల్, తుని ఎమ్మెల్యేగా తనను అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఏలూరి సుధారాణి, తుని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాకినీడి బాబు, వైఎస్సార్ సీపీ యువజన విభాగం తుని నియోజకవర్గ అధ్యక్షుడు ఏలూరి బాలు, గాంధీసత్రం చైర్మన్ అనిశెట్టి సూర్యచక్రరెడ్డి, పార్టీ పట్టణశాఖ అధ్యక్షుడు రేలంగి రమణాగౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ లాల్లడ దివాణం, జిల్లా వక్ఫ్‌బోర్డు వైస్ చైర్మన్ షేక్ ఖ్వాజా, కౌన్సిలర్ పులి సత్యనారాయణ, నాయకులు దిబ్బ శ్రీను, బర్రే అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో పలువురి చేరిక

తుని: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన నాయకులు, మహిళా కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరుతున్నారని రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి దాడిశెట్టి రాజా అన్నారు. మండలంలోని ఎస్.అన్నవరం క్యాంపు కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం తుని పట్టణం మూడో వార్డుకు చెందిన కోరిమిల్లి లలిత, కాశిరెడ్డి భవానీ, జాన్ ఆనంద్ ఆధ్వర్యంలో 30 మంది టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి మంత్రి రాజా కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయానికి కృషి చేయాలని రాజా కోరారు.

వైఎస్సార్ సీపీ కార్యాలయం ప్రారంభం



పార్టీ కార్యాలయంలో పూజలు చేస్తున్న తోట నరసింహం, వాణి దంపతులు

జగ్గంపేట: స్థానిక బాలాజీ నగర్‌లో నూతనంగా నిర్మించిన వైఎస్సార్ సీపీ కార్యాలయాన్ని శుక్రవారం ఆ పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తోట నరసింహం ప్రారంభించారు. తొలుత తోట నరసింహం, ఆయన సతీమణి వాణి, కుమారుడు రాంజీ, కోడలు శ్రీనిధి కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే సర్వమత ప్రార్థనలు జరిపారు. నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన నేతలు తరలివచ్చి తోట నరసింహానికి శుభాకాంక్షలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని తోట నరసింహం వారికి సూచించారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముస్లింల సంక్షేమానికి పెద్దపీట



గోకవరంలో తోట నరసింహాన్ని సన్మానిస్తున్న ముస్లిం పెద్దలు

- వైఎస్సార్ సీపీ జగ్గంపేట అభ్యర్థి తోట నరసింహం
- గోకవరంలో ఇఫ్తార్ విందు

గోకవరం: ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం విశేషంగా కృషి చేసిందని వైఎస్సార్ సీపీ జగ్గంపేట ఎమ్మెల్యే అభ్యర్థి తోట నరసింహం అన్నారు. స్థానిక ఎస్వీఆర్ ఫంక్షన్ హాలులో ఎంపీపీ సుంకర శ్రీవల్లి, పార్టీ నాయకుడు సుంకర వీరబాబు దంపతుల ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. తోట నరసింహం ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు అమలు చేశారన్నారు. ఆయన చలువతో ముస్లిం యువత ఉద్యోగావకాశాలు పొందారన్నారు. తెలంగాణలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ముస్లింల రిజర్వేషన్లు రద్దు చేస్తామని కేంద్ర మంత్రి అమిత్‌షా ప్రకటించారని, అటువంటి పార్టీతో రాష్ట్రంలో టీడీపీ, జనసేన కలిసి పోటీ చేస్తున్నాయన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ముస్లింల రిజర్వేషన్లు కొనసాగించడానికి చర్యలు తీసుకుంటారన్నారు. నియోజకవర్గంలో ముస్లిం సోదరుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు తోట నరసింహాన్ని శాలువాతో సత్కరించారు. తామంతా వైఎస్సార్ సీపీకే మద్దతు ఇస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో సచివాలయ మండల కన్వీనర్ దాసరి రమేష్, సొసైటీ చైర్మన్ దాసరి చినబాబు, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి వరసాల ప్రసాద్, జోనల్ ఇన్‌చార్జి గుల్లా ఏడుకొండలు, వక్ఫ్‌బోర్డు సభ్యుడు ఎస్ఎస్ ఆలీషా, నాయకులు కర్రి సూరారెడ్డి, నరాలశెట్టి నర్సయ్య, తోలేటి రాంప్రసాద్, వైస్ ఎంపీపీ మడికి మైనర్‌బాబు, ముస్లిం పెద్దలు మదీనా, చంటిసాహేబ్, షేక్ సిద్ధిక్ తదితరులు పాల్గొన్నారు.

అన్నివర్గాలకూ సంక్షేమ పథకాలు

- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోట నరసింహం తనయుడు రాంజీ
- రాకూరుపాలెం, వెదురుపాక గ్రామాల్లో ఎన్నికల ప్రచారం



రాకూరుపాలెంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న తోట రాంజీ

గోకవరం: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంతో రాష్ట్రంలో అన్నివర్గాల వారికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఆ పార్టీ జగ్గంపేట ఎమ్మెల్యే అభ్యర్థి తోట నరసింహం తనయుడు తోట రాంజీ అన్నారు. మండలంలోని రాకూరుపాలెం, వెదురుపాక గ్రామాల్లో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈ పథకాలతో పాటు మరిన్ని పథకాలు అమలు కావాలంటే వైఎస్సార్ సీపీ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావాలన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తన తండ్రి తోట నరసింహాన్ని ఎమ్మెల్యేగా, చలమలశెట్టి సునీల్‌ను ఎంపీగా గెలిపించాలని కోరారు. తొలుత ఎన్నికల ప్రచారంలో తోట నరసింహం పాల్గొనగా మహిళలు హారతులు పట్టారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ పాటి రాంబాబు, సొసైటీ చైర్మన్ దాసరి చినబాబు, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి వరసాల ప్రసాద్, జోనల్ ఇన్‌చార్జి గుల్లా ఏడుకొండలు, వైస్ ఎంపీపీ మడికి మైనర్‌బాబు, సర్పంచ్ దొడ్డి వెంకటలక్ష్మి, ఎంపీటీసీ శివదుర్గబాబు, నాయకులు దొడ్డి నాగేశ్వరరావు, సున్నం రాంబాబు, బద్దిరెడ్డి రాంబాబు(రెడ్డి), టౌన్ కన్వీనర్ వీర్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళల అభ్యున్నతికి కృషి

- వైఎస్సార్ సీపీ ప్రత్తిపాడు అభ్యర్థి వరుపుల సుబ్బారావు సతీమణి వెంకటలక్ష్మి
- చినశంకర్లపూడిలో ఎన్నికల ప్రచారం



చినశంకర్లపూడిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న వరుపుల వెంకటలక్ష్మి

ప్రత్తిపాడు: మహిళల అభ్యున్నతికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తోందని వైఎస్సార్ సీపీ ప్రత్తిపాడు ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు సతీమణి వెంకటలక్ష్మి అన్నారు. మండలంలోని చినశంకర్లపూడిలో శుక్రవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ నాయకులతో కలిసి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. మరిన్ని సంక్షేమ పథకాలు అమలు కావాలంటే జగనన్నను మళ్ళీ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలన్నారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా వరుపుల సుబ్బారావును, ఎంపీగా చలమలశెట్టి సునీల్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏపూరి రామారావు, ఎంపీటీసీ పిల్లా చిన్న, పార్టీ నాయకులు పిల్లా లోవబాబు ఏపూరి నాగమణి, గంటా శ్రీను పాల్గొన్నారు.

పార్టీ విజయానికి సైనికుల్లా పని చేయాలి

గండేపల్లి: వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయానికి కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని ఎంపీపీ చలగళ్ల దొరబాబు సూచించారు. మండలంలోని నీలాద్రిరావుపేటలో వైఎస్సార్ సీపీ కార్యాలయాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మద్దిపట్ల రామకృష్ణ, జేసీఎస్ మండల కన్వీనర్ తాళ్లూరి మధు, గ్రామ సర్పంచ్ ములంపాక సురేష్, పార్టీ నేతలు గోపి, వెంకన్నచౌదరి, శ్రీను, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం



ప్రత్యేక అలంకరణలో వేంకటేశ్వరస్వామి, అమ్మవార్లు

తుని: స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రాంతంలో వేంచేసిన ఏడు వారాల వేంకటేశ్వర స్వామివారి కల్యాణం శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. తాళ్లూరు జీయర్ స్వామి మఠాధిపతులు పొడుగు వెంకటసత్యనారాయణ, ప్రసాద్ పర్యవేక్షణలో ప్రత్యేక వేదికపై స్వామి, అమ్మవార్లను ప్రతిష్ఠించి పూజలు చేశారు. అనంతరం పండితులు కల్యాణ క్రతువును శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు చేపల అప్పలరాజు దంపతులు స్వామివారికి పెండ్లి వస్త్రాలు సమర్పించగా ఆలయ కార్యదర్శి కేశనకుర్తి సూర్యప్రకాష్ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో భారీ అన్నదానం నిర్వహించారు. లోక కల్యాణార్థం స్వామివారి పంచమ వార్షిక కల్యాణం నిర్వహించినట్లు ఆలయ ఉపాధ్యక్షుడు రామోజు నూకారావు తెలిపారు.

అవినీతి రహిత పాలనను ఆశీర్వదించండి



గెద్దనాపల్లిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న తోట వాణి, శ్రీనిధి

కిర్లంపూడి: అవినీతి రహిత పాలనతో పాటు అర్హులందరికీ సంక్షేమ లబ్ధి చేకూర్చిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని వచ్చే ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించాలని వైఎస్సార్ సీపీ జగ్గంపేట ఎమ్మెల్యే అభ్యర్థి తోట నరసింహం సతీమణి వాణి అన్నారు. గెద్దానాపల్లిలో శుక్రవారం తోట వాణి, ఆమె కోడలు తోట శ్రీనిధి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ శ్రేణులతో కలిసి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి సీఎం జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి జగ్గంపేట ఎమ్మెల్యేగా తోట నరసింహాన్ని, కాకినాడ ఎంపీగా చలమలశెట్టి సునీల్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల ఇన్‌చార్జి తోట బాబ్జీ, సర్పంచ్ మొల్లేటి గంగాభవానీ, ఎంపీటీసీ బొడ్డేటి నాగలక్ష్మి, మొల్లేటి గంగాధర్, బొడ్డేటి గోవిందు, బిరిసి రాజేష్, బీశెట్టి శివాజీ, పట్టు శ్రీను, గుర్ల నామణి, దాడి త్రిమూర్తులు, మద్దాల సురేష్, పెట్ల శ్రీను, దోమాల గంగాధర్ , కో ఆప్షన్ సభ్యుడు మీకా, మండల సచివాలయాల కన్వీనర్ జోకా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వనదుర్గ అమ్మవారికి చండీ హోమం



రత్నగిరిపై వనదుర్గ అమ్మవారికి చండీ హోమం నిర్వహిస్తున్న పండితులు

అన్నవరం: రత్నగిరిపై వనదుర్గ అమ్మవారికి శుక్రవారం చండీ హోమం నిర్వహించారు. పండితులు ఉదయం తొమ్మిది గంటలకు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి హోమం ప్రారంభించారు. 11 గంటలకు హోమగుండంలో హోమద్రవ్యాలను సమర్పించి పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం అమ్మవారికి నీరాజన మంత్రపుష్పాలు సమర్పించి భక్తులకు పంపిణీ చేశారు. వేద పండితులు వేదుల శర్మ, దత్తాత్రేయశర్మ, ఫణిశర్మ, చెల్లపిళ్ల ప్రసాద్, కూచుమంచి ప్రసాద్ తదితరులు హోమం జరిపారు. దేవస్థానం చైర్మన్ ఐవీ రోహిత్, సూపరింటిండెంట్ ఐవీ రామారావుతో పాటు 25 మంది భక్తులు రూ.750 చొప్పున టిక్కెట్లు కొనుగోలు చేసి హోమంలో పాల్గొన్నారు.

అమ్మవార్లకు లక్ష కుంకుమార్చన

ప్రధానాలయంలో సత్యదేవుని దేవేరి అనంతలక్ష్మీసత్యవతీదేవి అమ్మవారికి ప్రధానార్చకుడు ఇంద్రగంటి నర్సింహమూర్తి ఆధ్వర్యంలోనూ, కొండదిగువన కనకదుర్గ అమ్మవారికి ఆలయ అర్చకుడు కంచిబట్ల సాయిరామ్ ఆధ్వర్యంలోనూ రుత్విక్కులు లక్ష కుంకుమార్చనలు నిర్వహించారు.

వైఎస్సార్ సీపీలోకి 100 మంది చేరిక



శంఖవరంలో పార్టీలో చేరిన వారితో ఎంపీపీ పర్వత రాజబాబు

శంఖవరం: స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన సుమారు 100 మంది శుక్రవారం వైఎస్సార్ సీపీలో చేరారు. ఎంపీపీ పర్వత రాజబాబు సమక్షంలో సామర్ల నాగార్జున, బీరా రాజేష్, గెద్దాటి నాగేశ్వరరావు, శీకోటి డేవిడ్ రాజ్, మడికి కుమార్‌తో పాటు 100 మంది టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి ఎంపీపీ రాజబాబు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో ప్రత్తిపాడు ఎమ్మెల్యేగా వరుపుల సుబ్బారావు, కాకినాడ ఎంపీగా చలమశెట్టి సునీల్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పర్వత వివేక్, ఆచంట వెంకటేశ్వరరావు, గుద్దాటి నాగేశ్వరరావు, పులి ఏసుబాబు, పులి శివ, బోడపాటి చెల్లారావు, నడిపల్లి దుర్గాప్రసాద్, మొయ్యా సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

నిందితులపై చర్యలు తీసుకోవాలి

గోకవరం: మండలంలోని రంపయర్రంపాలెం సుందరమ్మ సత్రం భూముల్లో చెట్లను నరికిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతుకూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామంలో నిరసన ర్యాలీ చేశారు. పలువురు రైతు కూలీ సంఘం నేతలు పాల్గొన్నారు.

స్ఫూర్తిప్రదాత జగ్జీవన్‌రామ్



జగ్గంపేటలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు
- ఘనంగా బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి



ఏలేశ్వరంలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వరుపుల సుబ్బారావు

ఏలేశ్వరం: దేశ మాజీ ప్రధాని, సంఘ సంస్కర్త బాబూ జగ్జీవన్‌రామ్‌ను ప్రతిఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని వైఎస్సార్ సీపీ ప్రత్తిపాడు ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా శుక్రవారం జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఏలేశ్వరం పెద్దవీధి ఎస్సీ పేటలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి వరుపుల సుబ్బారావు పూలమాల వేసి నివాళులర్పించారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. వైఎస్సార్ సీపీ నాయకులు శిడగం వెంకటేశ్వరరావు, సామంతుల సూర్యకుమార్, సుంకర రాంబాబు, పైల విజయ్‌కుమార్, కోరాడ ప్రసాద్, తొండారపు రాంబాబు పాల్గొన్నారు.

రౌతులపూడి: స్వతంత్ర సమరయోధుడు, సంఘ సంస్కర్త, మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను మండలంలో గురువారం ఘనంగా నిర్వహించారు. రౌతులపూడిలో ఆదిఆంధ్ర అరుంధతి యువజన సంఘం ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి పూలమాల వేసి నివాళులర్పించారు. కులరహిత సమాజం, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జగ్జీవన్‌రావు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమాల్లో ఆది ఆంధ్ర అరుందతి యువజన సంఘం ప్రతినిధులు కాకాడ అబ్బు, గెద్దం నూకరాజు, కొత్తాల ఆనందకుమార్, డి. రాజుబాబు తదతరులు పాల్గొన్నారు.

కోటనందూరు: మండలంలోని బొద్దవరం ఎస్సీ కాలనీలో శుక్రవారం బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు. దళిత ప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే స్థానిక ఆదిఆంధ్రా యువజన సేవా సంఘం ఆధ్వర్యంలోనూ వేడుకలు నిర్వహించారు. జగ్జీవన్‌రామ్ అణగారిన వర్గాల అభ్యున్నతికి చేసిన కృషిని కొనియాడారు.

ఆదర్శంగా తీసుకోవాలి

గోకవరం: మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలని స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు సుంకర వీరబాబు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి వరసాల ప్రసాద్, ఎంపీటీసీ సభ్యురాలు తోలేటి రమ్యశ్రీ అన్నారు. స్థానిక సంజీవయ్యనగర్‌లో ఎఎస్పీ అధ్యక్షుడు గరబారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు తోలేటి రాంప్రసాద్, బోడపాటి వీరచంద్రం తదితరులు పాల్గొన్నారు.

జగ్గంపేట: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన మహనీయుడు బాబూ జగ్జీవన్‌రామ్ అని వైఎస్సార్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఒమ్మి రఘురాం అన్నారు. జగ్గంపేటలో శుక్రవారం జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు. జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీటీసీలు చెరుకూరి జయరాజు ,గొల్లపల్లి శ్రీను, వైఎస్సార్ సీపీ నేతలు రెడ్డిభానుప్రతాప్, నీలపల్లి అప్పారావు, కోరాడ సుబ్బారావు పాల్గొన్నారు.

శంఖవరం: భారత మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ దేశానికి చేసిన సేవలు మరువలేనివని మాజీ జెడ్పీటీసీ సభ్యుడు ఈగల అప్పారావు అన్నారు. మండలంలోని జి.కొత్తపల్లిలో శుక్రవారం బాబూ జగ్జీవన్‌రావు జయంతి వేడుకలు నిర్వహించారు. జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వైస్ సర్పంచ్ గెద్దం పెద్దిరాజు, ఈగల దేవుళ్లు, ఈగల రాజు, ఎడ్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రత్తిపాడు: స్థానిక జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు. బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి న్యాయవాదులు పూలమాల వేసి నివాళులర్పించారు. భారత ఉప ప్రధానిగా బాబూ జగ్జీవన్‌రామ్ చేసిన సేవలను కొనియాడారు. బార్ ఉపాధ్యక్షుడు మళ్ల గంగాధరరావు, ఐలాజ్ రాష్ట్ర అడ్‌హక్ కమిటీ కన్వీనర్ బుగత శివ, ఆర్. వెంకట్రావు పాల్గొన్నారు.

తొండంగి: మండలంలోని బెండపూడిలో బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ మద్దుకూరి వీరవెంకట సత్యనారాయణ చౌదరి(పెద్దబ్బు), వైఎస్సార్ సీపీ నాయకుడు ఆరుమిల్లి ఏసుబాబు చౌదరి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రావికంపాడులో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి ఇందుగపల్లి సురేష్, చైతన్య యూత్ సభ్యులు బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు.

జగ్జీవన్‌రామ్‌కు భారత రత్న ఇవ్వాలి



తునిలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేస్తున్న దళిత నాయకులు

తుని: భారత మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్‌కు భారతరత్న ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల అధ్యక్షుడు ముప్పిడి శ్యామ్‌కుమార్ డిమాండ్ చేశారు. తుని కొండవారిపేటలో శుక్రవారం జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు. జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దళిత నాయకులు జుత్తుక మురళీ, ఆరుగుల సతీష్, చీలి ప్రసాద్, మామిడి రాజా, జాన్, సంజాయ్ తదితరులు పాల్గొన్నారు.